
కథ



# విచారగ్రస్తుడు

ఆంగ్లమూలం: జాన్ గార్డినర్
తెలుగు అనువాదం: కొల్లూరి సోమశంకర్

ఆయన తన జీవితంలో ఎన్నడూ తప్పటడుగులు వేయకుండా మంచివాళ్లూ, మర్యాదస్తులు ఎల్లప్పుడూ నడిచే మార్గంలోనే తన పయనం కొనసాగించాడు. మహానగరంలో ఉద్యోగం చేసే అవకాశాన్ని వదులుకుని తమ కుటుంబవ్యాపారంలో తండ్రితో కలసి పనిచేయాలని ఎన్నో ఏళ్లక్రితం తను తీసుకున్న నిర్ణయంపై ఆయనకు ఎటువంటి సంశయాలు లేవు. కాని ఇప్పుడు ఈ చలికాలంలో గత మంతటినీ పునరావలోకనం చేసుకుంటుంటే ఆయనకు ఓ విధమైన విచారం కలిగింది. పెద్దబజారులో అది ఆయనకు ఆఖరి క్రిస్మస్ కావడంవల్ల కలిగిన విచారం కాదు. అంతకంటే లోతైన కారణం ఉంది.

ఆయన తన జీవితమంతా ఇదే వీథిలో, ఈ చిన్న వ్యాపారంలో గడిపేశారు. ఇక ఆయన సమయం ముగిసింది. త్వరలో పూర్తిగా ముగిసిపోనుంది. ఎలాగంటే, ఆ వీథిలో కుటుంబ వారసత్వంగా వ్యాపారం చేస్తున్నవారి కొట్లలో ఆయనదే చివరిది. మిగతావన్నీ ఎప్పుడో మూతబడ్డాయి. ఆయన కొట్టుకీ ఈమధ్య కొనుగోలుదార్లు రావడమే లేదు.

ఈ క్రిస్మస్‌కి ముందురోజున ఆయన తన కొట్టుని శాశ్వతంగా మూసేయబోతున్నారు. కొట్లోని వస్తువులన్నింటిని వేలం పాడనున్నారు. ఎప్పుడో ఆయన తండ్రి ప్రారంభించిన ఈ చిన్న వ్యాపారం కాలగమనంలో మరుగైపోనుంది. పాత తరంవాళ్లు ఏ క్లబ్‌లోనో కలుసుకున్నప్పుడు వారి జ్ఞాపకాలలో మాత్రమే మిగులుతుంది. కిటికీలోంచి వీథిలో కురుస్తున్న మంచును చూడసాగా రాయన. ఒక ఘట్టం ముగియనుంది. 'ఈ విషయం ఎవరికైనా తెలుసో, లేదో? ఎవరికీ తనపై శ్రద్ధ లేదా? ఇది కేవలం తన వ్యక్తిగత విషయమా?' ఇలా కొనసాగాయి ఆయన ఆలోచనలు.

'క్రిస్మస్ దగ్గర పడుతోంది. ఇదే ఇరవై ఏళ్ల క్రితం అయితే, రెండు మూడు వారాలకు ముందునుంచే పట్టణంలోని కొట్లన్నింటిలో హడావుడి మొదలైపోయేది.' అనుకున్నా రాయన.

'ఈరోజు మరీ విసుగ్గా ఉంది. శనివారం ఎప్పుడూ ఇంత నిరుత్సాహంగా లేదు...' అనుకుంటూ నిట్టూర్చా రాయన.

తన బంగారపుకొట్టు వెనుక గదిలోకి వెళ్లి కప్పులో టీ పోసుకుంటుండగా, గుమ్మందగ్గర ఎవరో సవ్వడి చేశారు. బహుశా ఎవరైనా కొనుగోలుదారేమో...

"నాన్నా! కొట్టు కట్టేసి ఇంటికి వెళ్లిపోవచ్చుగా?!" అంటూ ఆయన కూతరు గ్రేస్ లోపలికి వచ్చింది. తండ్రిదగ్గరికి వచ్చి ఆయన బుగ్గపై ఆప్యాయంగా ఓ చిన్నముద్దు పెట్టింది. "వీథుల్లో అసలేమాత్రం జనసంచారం లేదు. మీరు ఇంటికి వెళ్లి అమ్మతో కలిసి హాయిగా వెచ్చని మంటదగ్గర కూర్చోండి" అంది గ్రేస్.

"క్రిస్మస్ కదమ్మా...బాగా పొద్దు పోయేంతవరకు కొట్లని తెరిచే ఉంచాలి. ఈ మంచులో పాపం ఎవరైనా

ఉందికదా? ఇక ఆ టీ పారబోసి, ఇంటికి వెళ్లి హాయిగా అమ్మతో కాలక్షేపం చేయండి" అంది గ్రేస్.

"కాదమ్మా...కొట్టు కొట్టేసి సమయంవరకు ఉంటాను. ఇక అరగంటే కదా; ఎవరైనా రావచ్చు...." అంటూ మరో గుక్క టీ తాగారు.

"మీరు మహా మొండివారు" అంది గ్రేస్.

వాళ్లమ్మకూడా అచ్చం ఇదేమాట అంటుంటారు.

ఆమె కేదో బదు లిద్దామనుకుని, ఎందుకనో ఆగిపోయా రాయన. తిరిగి కిటికీలోంచి వీథిలోకి చూడసాగారు.

గ్రేస్ తండ్రివైపు తిరిగి, "సర్లెండి...నేను వెళ్లాలి. పిల్లలకి మందులు కొనడానికి వచ్చాను. ఈ మంచువల్ల వాళ్లకి దగ్గు. జలుబు వచ్చాయి" అంటూ కోటు బొత్తాలు సవరించుకుని గుమ్మంవైపు అడుగులు వేసింది.

"ఇంత రాత్రివేళ ఈ వీథిలో మీ ఒక్క కొట్టే తెరచి ఉంది. అందుకే మిమ్మల్ని ఇంటికి పంపిద్దామని నేను లోపలికి వచ్చాను. కొన్ని నిమిషాల ముందుగానైనా ఇంటికి వెళ్లి అమ్మతో గడపొచ్చుకదా?!" అడిగింది గ్రేస్.

"నేను మొండివాడిని కదమ్మా..." అంటూ ఆయన వీథిపైనుంచి దృష్టి మరల్చి గుమ్మందాకా వచ్చి, ఆమెని ఆప్యాయంగా తట్టాడు. "ఇంకా కొన్ని నిమిషాలలో ఎవరైనా వస్తే సరే; లేకపోతే ఇంటికి వెళ్లిపోతాను" అంటూ ఆమెకి వీడ్కోలు పలికాడు.

ఆమె బయటకు వెళ్లగానే చల్లగాలి ఒక్కసారిగా విసురుగా లోపలికి వచ్చింది. ఆయన టీ చల్లారిపోయింది.

కొంతసేపయ్యాక కొట్టు కట్టేద్దా మనుకుని ఆయన వెనుక గదిలోకి నడిచారు. ఆ రోజంతా పెద్దగా వ్యాపారం లేదు. అమ్మకాలు బహు తక్కువ. ఏవో కొన్ని ముఖ్యమైన కాగితాలను, గల్లాపెట్టెను తీసుకుని పెద్దబీరువా వైపు నడిచారు. ఆ బీరువాని దాదాపుగా డెబ్భైయ్యేళ్ల క్రితం ఆయన తండ్రి అక్కడ అమర్చారు. అప్పటినుంచి అది అక్కడే ఉంది. జాగ్రత్తగా బీరువా తాళం తెరచి తను తెచ్చిన కాగితాలు, గల్లాపెట్టెను, ప్రదర్శనలో ఉంచిన ఆబరణాలను భద్రంగా బీరువాలో పెట్టారు. ఇది ప్రతీరోజూ జరిగే తంతే అయినా, ఈ రోజు మరింత జాగ్రత్తగా ఉన్నారు. కొట్టు కట్టేసేముందు చేసే ప్రతీ పనిని ఆయన అత్యంతశ్రద్ధగా చేస్తారు. ప్రతీ వస్తువుని జాగ్రత్తగా దాస్తారు. అన్ని వస్తువులు లోపల పెట్టాక ఆ బీరువా తలుపుని మూసేశారు. నాటి వ్యవహారాలన్నీ సక్రమంగా ముగిసినందుకు ఆయనకు తృప్తిగా ఉంది.

వెనుక గదిలోకి వెళ్లి తన కోటు, బూట్లు తెచ్చుకోకుండా, మళ్లీ ముందు గదిలోకి వచ్చారు. కొట్టు మూయడాని కింకా పది నిమిషాల వ్యవధి ఉంది. ఇన్ని సంవత్సరాల కాలంలో ఆయన ఒకే ఒకసారి కొట్టును తొందరగా కట్టేశారు....అదీ ఆయన కూతురు పుట్టినప్పుడు! ఈ రోజు అటువంటి సందర్భ మేదీ లేదుమరి!

కిటికీలోంచి బయట దట్టంగా కురుస్తున్న మంచును, వీథిలో తళుక్కుమంటున్న క్రిస్మస్ దీపాలను చూస్తూ నిలుచున్నారు. కొట్టు ముందుభాగాన్ని స్థానిక సేవాదళంవారు అలంకరించారు. గత కొన్నేళ్లుగా ఆయన కొట్లో పెద్దగా బేరాలు లేనప్పటికీ, అన్ని కొట్లలోను పండగ వాతావరణం కనిపించాలనే ఉద్దేశ్యంతో మిగిలిన వ్యాపారులు ఈ ఏర్పాట్లు చేశారు. తను వ్యాపారం విరమించుకున్నాక స్థానిక సేవాదళంవాళ్లు ఈ కొట్టుని అలంకరిస్తారో, లేదో అన్న సందేహం ఆయన మదిలో మెదిలింది.


ఇంతలో గడియారం కొట్టు కట్టేసే సమయాన్ని సూచించింది. ఇక చేసేదేంలేక వెనుక గదిలోకి వెళ్లా రాయన. కోటు, బూట్లు తీసుకుని కది తలుపులు వేశారు. వాటిని ధరించి బయటి చల్లటిగాలులను పలకరించడానికి సిద్ధమయ్యారు. కొట్టంతా మరోసారి కలయజూసి, దీపా లార్పి బయటకు నడిచారు. తాళాలు వేసి కాలిబాటపైన నిలుచున్నారు. చలిగాలి వీస్తుంమడడంతో కోటులో ముఖాన్ని

## చెమటోడ్చయినా.. సాధిస్తా

**- బిపాశ**

*ఇంట్లో ఉన్నా, బయట తిరుగుతున్నా చలాకీగా ఉండాలి. వ్యాయామం దేహాన్నీ, మనసునూ ఉల్లాసంగా ఉంచుతుంది. హుషారైన జీవితాన్ని గడిపేందుకు జిమ్‌లో సభ్యులే కానక్కర్లేదు. వీలైనంతగా ఒంటికి పని చెప్తుంటే చాలు. ఎక్స్‌ట్రా కేలరీలు ఖర్చవుతాయి' అంటున్నది నటి బిపాశాబసు. ఆరోగ్యం గురించీ, తన అలవాట్ల గురించి ఆమె చెప్పిన సంగతులివి.*

* మోడలింగ్ చేస్తున్నప్పుడు ఆరోగ్యం గురించి అంతగా పట్టించుకోలేదు. నటిగా అదిప్పుడు తప్పనిసరి అయింది. ఆరోగ్యం పాడైతే షెడ్యూళ్లు దెబ్బ తింటాయి కదా.
* వారానికి మూడు రోజులే యాక్టింగ్. అలాగని మిగతా రోజుల్లో ఖాళీగా ఉండను. డాన్స్, టెన్నిస్ వగైరా... ఇవన్నీ యాక్టివ్‌గా ఉండేందుకే.
* గుండె బలానికి రోజూ ముప్పావు గంట ఎక్సర్‌సైజ్ చేస్తాను. ట్రెడ్‌మిల్ మీద అరగంట, ట్రైనర్ పైన పావు గంట. ఫలానా స్థాయి వరకూ ఎక్సర్‌సైజ్ చేయాలనుకోను. గుండె వేగాన్ని బట్టి ఆపేస్తాను. ఆ తర్వాత బరువులు మోస్తా. అదీ ఫిట్‌నెస్ కోసమే.
* ట్రెడ్‌మిల్‌ను ఎంజాయ్ చేస్తాను. యోగా చేయాలనుకుంటున్నాను. వండర్స్ చేస్తుందని. ఆరోగ్యానికి ఎంతో మేలు.
* టోస్ట్, కార్న్ ఫ్లేక్స్, జ్యూస్.. ఇవీ ఉదయం పూట నా అల్పాహారం. మధ్యాహ్నం చికెనూ, సబ్జీ రోటీ. లేదంటే సలాడ్ ఒక్కటే తీసుకుంటాను. ఈ మధ్య రాత్రి పూట భోజనం తగ్గించాను.
* డైటింగ్ చేస్తున్నా కానీ మరీ అంత ఎక్కువగా కాదు. కొవ్వు తక్కువ, కొవ్వులేని పదార్థాలను లాగిస్తుంటాను.
* పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం ట్రై చేస్తున్నా. బహుశా ఇప్పట్లో అది సాధ్యం కాకపోవచ్చు. కానీ సాధించి తీరుతా!



## తప్పిన మరణం

మనాలిలో 'ష్...!' చిత్రం షూటింగుల కోసం బాలీవుడ్ నటీనటులు తనీశ, దీనోమోరియా, గౌరవ్ కపూర్, దర్శకుడు పవన్ కౌల్ కలిసి ఓ కారులో బయలుదేరారు. ఉన్నట్టుండి ఎదురుగా మరో బండి రావటంతో దాన్ని తప్పించుకునేందుకు పక్కకు తిప్పాడు పవన్. అంతే కిందికి దొర్లిపోయింది కారు. దర్శకుడు చేయి పోగొట్టుకున్నాడు. గౌరవ్ బాగా గాయపడ్డాడు. దీనో దవడ, పక్కటెముక దగ్గర గాయాలయ్యాయి. చర్మం బాగా గీసుకుపోయింది. తనీశ తలకూ, నుదుటికీ, చెవికీ దెబ్బలు తగిలాయి. ఎవరినీ గుర్తు పట్టలేకపోయింది. మెదడుకు దెబ్బలేమీ తగల్లేదని తరువాత ఆస్పత్రిలో తెలిసింది. మరణం తప్పినందుకు భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నానని తనీశ తల్లి, నటి తనూజ అంటున్నది.

ఎన్.



వెచ్చని నీటిచుక్క జారి ఆయన పెదాలకు ఉప్పగా తాకింది. 'వెర్రివాడిని...' అనుకున్నారాయన. వీధి చివరికంటూ నడిచారు. తిరిగి వెనక్కి వస్తుంటే చలిగా అనిపించి కోటును సరిచేసుకున్నారు. తలెత్తి చూస్తే క్వీన్స్ హోటల్ కనిపించింది. కాకపోతే దాన్ని ఇప్పుడు ఆ పేరుతో పిలవడం లేదు. ఒకప్పుడు రోటరీక్లబ్బు సమావేశాలు జరిగిన ఆ హోటల్లో ఇప్పుడు మత్తెక్కించే సుందరీమణుల నృత్యాలు ప్రదర్శిస్తున్నారు. ఉన్నట్టుండి ఆయనకు ఆ హోటల్‌లోకి వెళ్లాలనిపించింది. లోపలికి వెళ్లి తాను ఆర్నెల్ల కోసారి తాగే బీరు తాగాలనిపించింది. పైగా ఈ హోటలుగురించి ప్రచారంలో ఉన్న విషయాలన్ని వాస్తవమో, కాదో తెలుసుకోవాలనుకున్నా రాయన.

లోపలి వాతావరణం మసకగానూ, పొగమంచుతోనూ నిండి ఉంది. అస్పష్టంగా వెలుగుతున్న దీపాలను పొగ ఆవరించింది. మొదట్లో ఏమీ కనిపించకపోయినా, ఎలాగోలా ఓ మూల కుర్చీలో చోటు సంపాదించారాయన. కొద్దిగా కోటును వదులు చేసుకుని సౌకర్యంగా కూర్చున్నారు.

ఇంతలో ఒంటిపై వచ్చుబొట్లు పొడిపించుకున్న ఓ యువతి వచ్చి, ఏం కావాలని అడిగింది. ఆయన కొంత బీరు తెమ్మని చెప్పారు. ఆమె ఆయన చెప్పినది తెచ్చిచ్చి, ఇటువంటి స్థలంలో మీకేం పని అన్నట్లుగా ఆయనకేసి చూస్తూ వెళ్లిపోయింది.

ఆయన మౌనంగా ఓ గుక్క తాగి చుట్టూ కలయజూశారు. అప్పటికి ఆయన కళ్లు ఆ వాతావరణానికి అలవాటు పడ్డాయి. లోపల ఎక్కువమంది లేరు. దూరంగా ఓ బల్లదగ్గర కొందరు కుర్రాళ్లు తాగుతూ వాగుతున్నారు. ఇంకో బల్లదగ్గర ఇద్దరు పెద్దలు గడ్డాలు పెరిగిపోయి, భావరహితంగా శూన్యంలోకి చూస్తున్నారు. మరో బల్లవద్ద కొందరు ఉద్యోగులు ఎ ˘ ం జ ా చేసుకుంటున్నారు. ఎా ం˘ ం తా తావి ం క్ ్డ ఉన్నట్లు తమ బ ా ం˘ ్య ల కి తె లి య ం ద నె ధీమాతో ఉన్నారు. అక్కడున్న వేదిక ఆయన ఊహించినట్లుగా అందగత్తెలతో కాకుండా, ప్రస్తుతానికి ఖాళీగా ఉంది.

అప్పుడప్పుడూ ఓ గుక్క తాగుతూ ఆయన నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఈ హోటల్ ఇంతకాలం ఎలా మనగలిగిందని ఆయనకి ఆశ్చర్యం కలిగింది. ప్రస్తుతస్థితిలో ఈమాత్రం జనాలని ఆకట్టుకుంటూ ఈ పట్టణంలో ఈ హోటల్ ఎలా నిలదొక్కుకో గలిగిందో ఆయనకు అర్థం కాలేదు. వెనుకనుంచి సంగీతం వినబడీ వినబడనట్లుగా మోగుతోంది. ఎవరూ గుర్తించలేని ఆ రాగమేదో హఠాత్తుగా ఆగిపోయింది. దాని స్థానంలో చెవులు హోరెత్తించే రాక్ గీతాలను అందుకున్నారు. అది వినగానే ఆయన ముఖం చికాకుగా పెట్టారు. ఇంతలో వేదికపై ఓ యువతి ప్రత్యక్షమై సంగీతానికి తగ్గట్టుగా నృత్యం చేయసాగింది. ఆమె అర్ధనగ్నంగా నృత్యం చేస్తుండడం ఒక్క క్షణంపాటు ఆయనలో తమకం కలిగించింది. కాని, వెంటనే ఆయన మనసు ఆయనను హెచ్చరించింది.

'ఈ అమ్మాయికూడా ఒకరి కూతురే! కొందరి ఆశలకు, కలలకు ప్రతిరూపమేకదా! పాపం ఆశలు అడియాసలు కాగా, కలలు కల్లలు కాగా ఈ స్థితిలో పోకిరి కుర్రాళ్లముందు, వయసుడిగిన వృద్ధులముందు నాట్యం చేయాల్సి వస్తోంది' అనుకున్నా రాయన.

ఇంతలో ఆయన ఆలోచనల్ని భగ్నం చేస్తూ, "బావుందికదూ...." అనే మాటలు వినిపించాయి. తలతిప్పి అటువైపు చూశారు. పూల వ్యాపారం చేసే ఓ పరిచయస్తుడు కనబడ్డాడు. "ఆ పిల్ల బావుందికదూ?" మళ్లీ అన్నాడా వ్యక్తి.

ఆయనకు ఇబ్బందిగా ఉంది.

"మీరు నాకు తెలుసు...మీది బంగారం కొట్టుకదా. మీరేంటి ఇక్కడున్నారు? " అడిగాడు పూలవ్యాపారి.

"నిజమే...ఇది నేను ఉండాల్సిన స్థలం కాదు..." అంటూ ఆయన బయటకు కదిలారు.

బజారంతా మరోసారి తిరిగి ఇంటి ముఖం పట్టారు. ఇంకా ఆలస్యం చేస్తే ఆయన భార్య సగం పట్టణాన్ని అప్రమత్తం చేసేస్తారు. కాళ్ల కింద మంచు కరిగిపోతుండగా, ఆయన తన విచారాన్ని దాచుకుంటూ ఇంటివైపు నడవసాగారు. హోటల్‌కి వెళ్లిన సంగతి భార్యకి చెప్పదలచుకోలేదు. తాగిన వాసన తెలియకుండా ఉండడానికి ఆయన వక్కపొడి నోట్లో పోసుకున్నాడు. ఆవిడకు తెలియని విషయాలేవి ఆవిడని బాధించవని ఆయన నమ్మకం.

తలుపు కొట్టగానే ఆయన భార్య గబగబా వచ్చి తలుపు తీశారు. ఆయన కోటుపై ఉన్న మంచుని తుడుస్తూ, "ఏమైపోయారు ఇంతసేపు?" అని అడిగా రావిడ.

"కొట్లోనే ఆలస్యమైంది." అబద్ధం చెప్పా రాయన.

"ఇందాక గ్రేస్ ఫోన్ చేసింది. మీరు కొట్లో ఖాళీగానే ఉన్నారని చెప్పింది. తొందరగా ఇంటికి వెళ్లమన్నా, వెళ్లనని మొండిపట్టు పట్టారటగా..." అన్నారావిడ.

"ఆఖరి నిమిషంలో కొనడానికి వచ్చారు." మరో అబద్ధం చెప్పా రాయన కోటు విప్పుతూ.

"పోన్లెండి...మంచిపని చేశారు. ఇంకానయం కొట్టు తొందరగా కట్టేయలేదు." అన్నా రావిడ. భర్త సమాధానం సరైనదా, కాదా అని ఆవిడ నిర్ధారించుకోలేదు. ఆ అవసరమే లేదావిడకు.

అబద్ధాలు చెప్పినందుకు ఆయన నొచ్చుకున్నారు. ఆయనలో అపరాధ భావం తలెత్తింది. జరిగినదంతా ఉన్నదున్నట్లుగా చెప్పినా, ఆవి డేమీ అనేవారు కాదు. ఏభై ఏళ్ల సహచర్యంతో బలపడిన అనుబంధం వారిది. అయితే, ఆయన తన తప్పును దిద్దుకోడానికి ప్రయత్నించకుండా మధ్య గదిలోకి నడిచాడు. ఆయన అరుదుగా ఆలస్యంగా వచ్చినప్పుడు చేసేవిధంగానే, ఆవిడి పొయ్యిపైన రాత్రి భోజనాన్ని వెచ్చజేశారు. ఆవిడ ప్రస్తుత తరంవాళ్లు ఉపయోగిస్తున్న మైక్రోవేవ్‌లకు ఇంకా మారలేదు.

ఆవిడకు కృతజ్ఞతలు చెప్పి భోజనాన్ని అందుకున్నారు. పెద్దగా ఆకలి లేకపోవడంతో అన్యమనస్కంగా తినసాగా రాయన.

"బయట బాగా చలిగా ఉందికదూ?" అన్నా రావిడ.

ఇద్దరూ టీవీ చూడసాగారు.

"ఈసారి మంచి మంచు క్రిస్మస్...." అన్నారాయన అన్నం తింటున్నట్లుగా నటిస్తూ.

రెండు మూడుసార్లు మాట్లాడాలని ప్రయత్నించి ఆయన ముభావంగా ఉండడంతో మౌనంగా ఉండిపోయా రావిడ. ఆయన తన ఆలోచనలలో తానుండిపోయారు. ఆరోజు ప్రారంభంనుంచి తనని వెంటాడుతున్న విచారాన్ని వదిలించుకోలేక పోతున్న రాయన.

"మీ వ్యాపార విరమణగురించి ఆలోచిస్తున్నారా?" అడిగారు ఆవిడ.

ఆ ప్రశ్నకి జవాబు ఆవిడకీ తెలుసు.

జవాబు చెప్పడానికి ఓ క్షణం ఆగి, రిమోట్‌తో టీవీ ఛానెల్ మార్చి, "అవును...దాని గురించే ఆలోచిస్తున్నాను" అన్నా రాయన. మళ్లీ ఛానెల్ మార్చారు.

"కొట్టు కట్టేశాక హోటల్‌కి వెళ్లి బీరు తాగాను." నిజం ఒప్పుకున్నా రాయన.

"మీ నోటివాసనని బట్టి నేనప్పుడే గ్రహించాను." అన్నా రావిడ.

"నేను నిన్ను ఒక్క నిమిషంపాటు కూడా మోసపుచ్చలేను." అన్నా రాయన మెల్లిగా.

"నన్ను మోసం చేయాలని మీ రెందుకు అనుకుంటారు? చాలా ఏళ్లక్రితమే మనం మనమధ్య రహస్యాలు ఉండకూడదని ఒప్పందానికి వచ్చాం." అన్నా రావిడ.

"నిజమే...నన్ను క్షమించు" అన్నా రాయన.

ఓ క్షణంపాటు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

"మీరసలు విరమణ చేయక్కర్లేదు. మీకు మీరే యజమాని కదా...ఇందులో మిమ్మల్ని బలవంతం చేసేదేమీ లేదు. నేను మీకు ముందే చెప్పానుకదా..." అన్నా రావిడ.

"వ్యాపారం చాలాకాలం చేశాను. ఇక నీతోను, మనవలతోనూ కాలక్షేపం చేయాలి" అన్నారాయన చేతిలోని రిమోట్‌ను బల్లపై పెడుతూ.

"మరింకేం...అయినా, ఎందుకు విచారంగా ఉంటున్నారు?" ఆవిడ అడిగారు, ఆయన బాధేంటో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ.


"నాకే తెలియదు. వెర్రితనం కావచ్చు. ఇన్నేళ్ల కాలాన్ని ఎలా గడిపా నన్నది నేనెప్పుడూ పట్టించుకోలేదు. నాదైన ప్రపంచంలో ఉండిపోయాను. కాని, హఠాత్తుగా ఈ లోకంలోకి వచ్చేసరికి అన్నీ మారిపోయాయి. నాకు తెలిసిన వ్యక్తులు తిరిగిరాని చోటుకి వెళ్లిపోయారు. అంతా విభిన్నంగా ఉన్నాయి. ఏవో పిచ్చి ఆలోచనలు నా మనసుని ఆక్రమించుకున్నాయి..." చెప్పా రాయన.

"పిచ్చి ఆలోచనలేం కాదు. మీ జీవితంలో...కాదు కాదు....మన జీవితంలో కొత్తమార్పు సంభవించబోతోంది. నాక్కూడా ఇటువంటి

## ఋతుస్రావ సమస్యలు జాగ్రత్తలు

మనదేశంలో 22 శాతం మహిళలు ఋతుస్రావ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఒక అధ్యయనంలో తేలింది. అధికఋతుస్రావంతో బాధపడే మహిళల శాతమే ఎక్కువ. మెనోరేజియా అనే ఈ సమస్య వలన అధికఋతుస్రావం కావటం, ఋతుస్రావసమయంలో కూడా పెరుగుదల జరుగుతుంది. ఈ సమస్య సాధారణంగా 30 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు మహిళలలో ఉంటుంది.

ఈ అధికరక్తస్రావానికి హార్మోన్లలో సమతుల్యత లేకపోవటం, గర్భాశయంలో గ్రంథుల వాపు చేత యేర్పడిన వ్యాధులు, పొత్తి కడుపు వాపు, ఎండోమిట్రియోసిస్ వంటి జననాంగసంబంధితసమస్యలు



కారణాలుగా లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీలోని స్త్రీరోగవిభాగంలోని నిపుణురాలు డాక్టర్ ఉమాగోయెల్ పేర్కొంటున్నారు. ఈ సమస్యకు సాధారణంగా మందులు, హార్మోన్స్ ద్వారా చికిత్స చేయడం జరుగుతుంది. గర్భసంచి తొలగించవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది. సరైన సమయంలో దీనికి చికిత్స జరగటం చాలా అవసరం.

సుంకర

## అమీష మోజుపడింది!

*ఎవరో యువకుని మీద కాదు. ఓ ఆభరణం మీద! దుబాయిలో జరిగిన వజ్రాభరణాల ప్రదర్శనలో ఓ ఆభరణం చూసి బహుముచ్చట పడిపోయిందట అమీష. ఆ నగ డిజైనుకూ, అది మెరుస్తున్న తీరుకూ ధామ్మని పడిపోయిన అమీష, దాన్ని కొనేసుకుందట. ఇహ నక్కడి నుంచీ ఇరవై నాలుగ్గంటలూ దాన్ని దిగేసుకుని తిరగాలని నిర్ణయించుకుని ఆ పని కూడా సాగించిందట. నమ్మకపోతే ఈ ఫోటో చూడండి.*

*ఎన్.*



ఆలోచనలే ఉండేవి. కాని, మీకు బెంగ మరీ ఎక్కువగా ఉంటోంది. ఇంట్లోకన్నా మీరు ఎక్కువ కాలం కొట్లోనే గడిపారు. ఇప్పు డిక కొట్టు ఉండదు కాబట్టి మీకే బెంగ! దీనికి అలవాటు పడడం కొంచెం కష్టమే..." అన్నా రావిడ, ఆయనకు ధైర్యం చెప్పడానికి ప్రయత్నిస్తూ.

"అబ్బే...నాకు పెద్దగా బెంగేమీ లేదు. నేను బాగానే ఉంటాను" అన్నా రాయన.

ఆయన దగ్గరకు వెళ్లి భుజంమీద చెయ్యి వేసి, "మీకు తోడుగా నే నెప్పుడూ ఉంటాను." చెప్పా రావిడ. "మీ జీవితంలో ఎన్నడూ మారని భాగాన్ని నేను..." అన్నా రావిడ మెల్లిగా.

"నాకు తెలుసు" అంటూ ఆమె నుదుటిపై చుంబించా రాయన.

తర్వాత ఆవిడని వదిలి బల్లపై ఉన్న రిమోట్‌ను చేతిలోకి తీసుకున్నారాయన. ఆయన తిన్న కంచం తీసుకుని ఆవిడ లోపలికి వెళ్లడంతో వారిమధ్య సంభాషణ ముగిసింది. కాని, సాన్నిహిత్య భావన మాత్రం మరింత పెరిగింది. నులివెచ్చని మంటని ఆస్వాదిస్తూ టీవీలో సినిమా చూస్తూ కూర్చున్నా రిద్దరూ.

ఆయనను జ్ఞాపకాలు చుట్టుముట్టాయి. ఈ ఇంటిని వాళ్ల పెళ్లైన కొత్తల్లో కట్టారు. అప్పట్లో అది పట్టణంలో కెల్లా సొగసైన భవనం. కాని, తర్వాతి కాలంలో ఎందరో వచ్చి ఇక్కడ ఇళ్లు కట్టుకోడంతో ఈప్రాంతం మరింత శోభాయమానంగా తయారైంది. కాలం గడిచేకొద్దీ కొత్తఇళ్లు పెరుగుతుండడంతో, రంగువెలసిన పాతకాలపు ఇళ్లు వెలవెలబోతున్నాయి. ఆ విషయంలో తాను మిగతావారికంటే వెనుకబడి పోయినట్లు ఆయన గ్రహించాడు.

కాని, ఇంట్లో హాయిగా, విశ్రాంతిగా కూర్చుని ఉన్నప్పుడు బాహ్యప్రపంచపు సమస్యలేవీ ఆయన దరికి చేరవు. ఆయనకు ఈ ఇల్లంటే చాలా ఇష్టం. ఆయన భార్య మొదటిసారిగా కాపురానికి వచ్చింది ఈ ఇంటికే. వాళ్ల కూతురు కూడా ఈ ఇంట్లోనే పుట్టింది. ఈ ఇంట్లోనే భార్యాభర్త లిద్దరూ ఏభై ఏళ్లు కలిసి జీవించారు. మరింత మానసిక పరిపక్వత సాధించారు. జీవితంలో ఆటుపోట్లు ఎదురైనప్పుడు ఈ ఇల్లే ఆయనకెంతో భరోసాని, భద్రతాభావా న్నిచ్చింది.

ఆవిడ సినిమా చూడడంలో నిమగ్న మవగా, ఆయనను మళ్లీ దిగులు ఆవరించింది. ఇంట్లో హాయిగా, నిశ్చింతగా ఉన్నప్పటికీ....'తను అనుకున్న మార్గంలోనే తన జీవనయానం సాగిందా, లేదా...' అని ఆయన ఆలోచించసాగారు. కొట్టు గురించి ఆలోచిస్తూ గతంలోకి జారుకున్నారు.

మర్నాడు ఆదివారం. కొట్టుకి వెళ్లక్కర్లేదు. కాని, మరో రెండు వారాల్లో కొట్టుని శాశ్వతంగా మూసేస్తున్నారు. అప్పుడిక ప్రతిరోజూ ఆదివారమే. కొత్త జీవితం ఎలా ఉంటుందో అనుకుంటూ ఆయన నిద్రలోకి జారుకున్నారు.

000

ఆదివారం గడిచిపోయింది. తర్వాత మరో పదిరోజులు కూడా గడిచిపోయాయి. కొట్టుని శాశ్వతంగా మూసేసేరోజు దగ్గర పడుతున్నకొద్దీ ఆయనలో మిశ్రమ భావాలు తలెత్తుతున్నాయి. ఆయనలో విచారం మరింత పెరిగింది. కొట్టు మూసేశాక, హోటల్‌కి వెళ్లిన రోజునే ఆయన గ్రహించారు....లోకం తీరు మారిపోయిందని, తను ఇమడలేడని! కొత్తదనం వెల్లువలో పాతవన్నీ కొట్టుకుపోవడం ఖాయమని ఆయనకు అర్థమైంది. అందుకు తానేమీ మినహాయింపు కాదని ఆయనకూ తెలుసు. జీవితంలో తాను సాధించిన విజయాలను, తన కెదురైన అపజయాలను నెమరు వేసుకున్నారు.

కొట్టుని శాశ్వతంగా మూసేయడానికి రెండు రోజులముందు ఓ స్థానిక పత్రికా విలేఖరి ఆయన గురించి వార్త రాయడానికి వచ్చాడు. ఆయన్ని విలేఖరి బంగారం వ్యాపారం గురించి, పట్టణంలో ఆయన గమనించిన మార్పుల గురించి, వ్యాపారంద్వారా ఆయన చేసిన ప్రజాసేవ గురించి....ఎన్నో ప్రశ్న లడిగి వివరాలు రాసుకెళ్లాడు. వాస్తవానికి ఈ విలేఖరి ఇంటర్వ్యూ కావాలని ఫోన్ చేశాక, ఆయన తాను చెప్పదలచుకున్న విషయా లన్నింటినీ చాలాసార్లు మననం చేసుకున్నాడు. తీరా ఇంటర్వ్యూ జరుగుతున్న సమయంలో ఆయన నోట అనుకున్న మాటలు రాలేదు. ఏవో పొడి సమాధానాలు చెప్పేశారు. విలేఖరి వెళ్లిపోయిన తర్వాత అయ్యో అని అనుకున్నారు. ఇక దినపత్రికలో ఓ సాధారణమైన విరమణ వార్త వస్తుంది.

విరమణరోజు రానేవచ్చింది. ఆయన పొద్దున్నే నిద్రలేచి స్నానాదులు, ఫలహారం సమయానికి కానిచ్చారు. మిగతా రోజుల్లానే తన పనులన్నీ సకాలంలో ముగించుకున్నారు. కాకపోతే, మధ్యాహ్న భోజన విరామ సమయంలో కొందరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కేక్ తీసుకువచ్చి ఆయనతో కోయించారు. పత్రికా విలేఖరి కొన్ని ఫొటోలు తీశాడు. ఆయన భార్య, కూతరు వీధిలోని ఒకరిద్దరు స్నేహితులు కూడా ఆ సమయంలో అక్కడే ఉన్నారు. తర్వాత మెల్లిగా ఒక్కొక్కరు వీడ్కోలు తీసుకున్నారు. ఆయన భార్య ఆఖరున వెడుతూ, ఇంకా కొనుగోలు చేయాల్సిన వస్తువు లున్నాయని, వాటిని కొనుక్కుని మళ్లీ వస్తానని చెప్పి వెళ్లారు.

మర్నాడే క్రిస్మస్ కాబట్టి ఆయన కొట్టు కొద్దిపాటి జనంతో కిటకిట లాడసాగింది. కొట్టును తెరచిఉంచి, ప్రజల అవసరాలు తీరుస్తున్నందుకు ఆయనకు సంతోషం కలిగింది. ఆయన భార్య తిరిగి వచ్చేసరికి కొట్లో ఇంకా రద్దీ తగ్గలేదు. మళ్లీ కొంతసేపాగి వస్తానని ఆవిడ బయటకు వెళ్లారు. కొట్టు మూసేసే సమయం కావచ్చింది. అయినా, ఆవిడ ఇంకా రాలేదు. రోజూలాగానే డబ్బును, ముఖ్యమైన కాగితాలను వెనుక గదిలో బీరువాలో పెడుతుండగా, ముందుగది గుమ్మందగ్గర చప్పుడైంది. తన భార్యేమోనని అనుకున్నారు. బయటకు వచ్చి చూస్తే ఓ యువతి నిల్చుని ఉంది.

"ఏంకావాలమ్మా?" అడిగా రాయన.

ఆమె ప్రదర్శనలోని వస్తువులని చూడసాగింది.

"మీ కేమైనా ప్రత్యేకమైన వస్తువు కావాలా?"

అని అడిగా రాయన.

"నా కో లాకెట్ కావాలి. అది అచ్చం దీనిలాగే ఉండాలి" అంటూ తన సంచీలోంచి ఓ పాత లాకెట్‌ను తీసి చూపించింది. "దీన్ని నా కోసం క్రితం ఏడాది మావారు కొన్నారు. ఇది మా అమ్మాయికి బాగా నచ్చింది. ఈ ఏడాది అమ్మాయికి కూడా ఇలాంటి లాకెట్ కొనిస్తానని ఆయన మాటిచ్చారు..." అంటూ చెప్పడం ఆపిం దామె.

"మీవారు కొనడం మర్చిపోతే, మీరు కొనుక్కుని తీసుకెడుతున్నారు. అవునా?" అనడిగారు ఆయన, ఆమె రాకకి కారణం ఊహిస్తూ.

కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా ఉండి, "ఈమధ్యే మా వారు చనిపోయారు...." అని చెప్పిం దామె.

"అయ్యో పాపం....మీకెంత కష్ట మొచ్చింది?!" సానుభూతి వ్యక్తం చేశా రాయన.

"పాప ఈ లాకెట్ గురించి పూర్తిగా మర్చిపోయిందనే అనుకున్నాను. కాని, ఈ రోజు ఓ పార్టీలో క్రిస్మస్ తాతయ్యను లాకెట్ కావాలని అడిగింది. ఇక తప్పదు. ఓ లాకెట్ కొనాలి. లేకపోతే పాప చాలా బాధ పడుతుంది. జీవితాంతం బాధ పడుతూనే ఉంటుంది..." చెప్పిం దామె.

ఓ క్షణం ఆగి మళ్ళీ చెప్పడం మొదలుపెట్టింది. "బహుళ అంతస్తులలో ఉండే పెద్ద పెద్ద కొట్లన్నీ తిరిగాను. కాని, ఎక్కడా ఇటువంటి లాకెట్ దొరకలేదు. ఇది చాలా పాత తరహాది. మీదగ్గిర దొరుకుతుందేమోనని ఆశగా వచ్చాను...."

"ఏదీ ఆ లాకెట్ ఇటివ్వండి..." అంటూ దాన్ని తన చేతిలోకి తీసుకుని పరిశీలనగా చూశా రాయన. తర్వాత తన దగ్గరున్న లాకెట్లలోంచి ఒకదాన్ని బయటకు తీశారు. అది దాదాపు ఆమె తెచ్చిన లాకెట్‌లాగానే ఉంది. "దీన్ని చూడండి..." అంటూ ఆమె కందించారు.

"అద్భుతం....రెండు అచ్చం ఒకేలా ఉన్నాయి. పాప తేడా అస్సలు కనిపెట్టలేదు." అందామె సంతోషంగా.

లాకెట్‌ను తీసుకుని దాన్ని భద్రంగా డబ్బాలో పెట్టి, గల్లాపెట్టె వైపు అడుగులు వేయబోతుంటే, బహుశా ఇదే తన ఆఖరి అమ్మకమని ఆయనకు స్ఫురించింది. ఆమెవైపు తిరిగి, "దీన్ని బహుమతి కాగితంలో చుట్టివ్వనా?" అని అడిగారు.

"వద్దు...అలా డబ్బాలో పెట్టి ఇచ్చేయండి చాలు" అంటూ, "మీకు నా కృతజ్ఞతలు. ఈ లాకెట్ చూసి నా చిట్టితల్లి రేపెంత ఆనందిస్తుందో నేను చెప్పలేను..." చెప్పిందామె.

సంతోషంతో కన్నకూతురి కోరిక తీర్చగలిగినందుకు ఆమె ముఖం వెలిగిపోతోంది. ఇంతలో ఆయన భార్య లోపలకు వచ్చారు.

లాకెట్ ఉన్న డబ్బాని, తన కొట్టు పేరు ముద్రించి ఉన్న సంచీలో పెడుతూ, "చూడం డమ్మా! మీరు డబ్బు లివ్వక్కర్లేదు. దీన్ని మీకు, మీ పాపకు క్రిస్మస్ బహుమతిగా ఇస్తున్నాను" అన్నా రాయన.

పర్సులోంచి డబ్బులు బయటకు తీయబోతున్న ఆమె విస్తుబోయింది. ఆశ్చర్యంనుంచి తేరుకున్నాక, "అదేంటి? వద్దు...వద్దు" అంది.

"నా కొట్లో మీకు కావల్సినది దొరికింది. అంతకంటే నాకు సంతోషం ఏముంది? మీ ముఖంలో కనిపించిన ఆనందమే ఆ లాకెట్ విలువ చేస్తుంది. మీరు నా కొట్లో కొనడం నన్ను గౌరవించినట్లుగా నేను భావిస్తాను. కాబట్టి తీసుకోండి." అన్నా రాయన.

అనేకసార్లు కృతజ్ఞతలు చెప్పి, ఆ లాకెట్‌ను తీసుకుందామె. బయటకు వెళ్లబోతూ మళ్లీ ఆయనవైపు తిరిగి, "మీకు తెలుసా...ఈ రోజుల్లో వ్యాపారులందరూ ఒకేలా ఉంటారని నేను భావించాను. మనకేది అవసరం లేదో దాన్ని మనచేత కొనిపించాలని చూస్తారు. లేదా, మనం వాళ్లకి ఏదో అసౌకర్యం కలిగిస్తున్నట్లుగా భావిస్తారు. మీరు మిగతావాళ్లలా కాదు. మీ రెంతో మంచివారు...మీకు మరోసారి కృతజ్ఞతలు." అంది.

బయటకు నడిచి చీకటిలో కలిసిపోయింది.

ఆయన భార్య ఆయనకేసి చూస్తూ చిన్నగా నవ్వుతున్నారు.

"ఏమైంది?" అడిగా రాయన.

"ఏంలేదు...వెళదామా?!" అన్నా రావిడ.

"వెడదాం" అని, వెనుక గదిలోకి వెళ్లి కోటు, బూట్లు తెచ్చుకున్నారు. కొట్టంతా జాగ్రత్తగా చూసి, దీపాలు ఆర్పి గుమ్మంవైపు నడిచారు. భార్య బయటకు నడవడం కోసం, తలుపు తీసి పట్టుకున్నారు. ఆవిడ బయటకు నడిచాక, ఆమెను అనుసరించాడు. కొట్టుకి తాళం వేసి బయటి దీపాన్ని కూడా ఆర్పేశాడు.

ఆవిడ ఆయన కేసి చూస్తూ ఇంకా చిన్నగా నవ్వుతున్నారు.

"అంతా అయిపోయింది...పదా!" అంటూ ఆవిడ చేయందుకున్నారు.

"అంతేకదా మరి" అన్నా రావిడ.

ఈసారి ఆయన ఓ చిరునవ్వు నవ్వారు.

000

ఆ రాత్రి ఇంట్లో మధ్యగదిలో హాయిగా, విశ్రాంతిగా కూర్చున్నారిద్దరూ. సాయంత్రం కొట్లో లాకెట్ కొనడానికి వచ్చిన యువతితో ఆ కొద్దిపాటి పరిచయం, వ్యాపారంలో తన వ్యవహారశైలి పరిపూర్ణమైన సంతృప్తిని కలిగించింది. జీవనయానంలో తానెంచుకున్న మార్గం సక్రమమేనని ఆయనకు ఋజువైంది.

ఆయన భార్య ఆయన భుజంపై ఆప్యాయంగా చేయి వేశారు. "మీరు ఇంట్లో ఉంటే ఎంతో బావుంటుంది." నెమ్మదిగా ఆయన చెవిలో చెప్పా రావిడ.

"ఆయన తలూపుతూ, "అవును...ఇంట్లో ఉండడం ఎంతో బావుంది" అన్నారు, తేలికపడ్డ మనసుతో.

ఇటువంటి ఇల్లు ఎవరికి మాత్రం ఇష్టం ఉండదు చెప్పండి?! ■

## ఆభరణాల మోడల్‌గా ఊర్మిళ!

*ఇదేమిటి కథ అడ్డం తిరిగిందా? అనిపిస్తున్నది కదూ? మోడల్స్‌గా వున్న అమ్మాయిలు బాలీవుడ్‌లోకి నటీమణులుగా ప్రవేశించటం అందరికీ తెలిసిందే. కానీ ఇంత పేరు తెచ్చుకున్నాక, నటి ఊర్మిళామాతోండ్కర్ మోడల్ రంగం పట్ల మోజు చూపుతూందట. ఇటీవల దుబాయికి వెళ్లినప్పుడు జరిగిన ఓ వజ్రాభరణాల ప్రదర్శనలో వేదిక మీదికి కాట్ వాకింగ్ చేస్తూ వచ్చిన ఊర్మి బేబీని చూసిన అరబ్బు లందరి మెడలూ అటు వైపే తిరిగిపోయాయట ఆశ్చర్యంతో. ఊర్మిళ ఈ వాకింగ్‌ను రిహార్సల్ లేకుండానే చేసిందట. ఆమె అట్లా వేదిక మీద కనిపించటానికి వెనుకో పారిశ్రామికవేత్త వున్నాడంటున్నారు పరిశీలకులు. వజ్రాలన్నా, వజ్రాల వర్తకులన్నా ఊర్మిళకు తగని ఇష్టమట మరి!*

ఎన్.

